Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 212 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 1 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## యువతకు 60 వేలు ఉద్యోగాలే లక్ష్యం : ఎంపీ సానా సతీష్ బాబు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ముందడుగు వేస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 60,000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి పథకం అమలును వేగవంతం చేయాలని రాజ్యసభలో ఆయన గళమెత్తారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, శిక్షణకు అవసరమైన మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖను కోరారు. ఎంపీ చొరవతో ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ప్రధానంగా కాకినాడ, పెద్దాపురం, భీమవరం, సామర్లకోట క్లస్టర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఈ ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు మెరుగైన శిక్షణ ఇచ్చి, పారిశ్రామిక రంగానికి సిద్ధం చేయడం లక్ష్యం. లితఱుకులిలో మౌలిక సదుపాయాల పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇవి పూర్తయితే స్థానికంగా ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయి. "కాకినాడ నియోజకవర్గ యువతకు మెరుగైన భవిష్యత్తు అందించడమే నా లక్ష్యం. ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధికి అవసరమైన నైపుణ్యం కూడా అందిస్తాం" అని సానా సతీష్ బాబు స్పష్టం చేశారు. ఈ చర్యలతో రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రం మారడమే కాకుండా, వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు సుగమం కానున్నాయి.

## డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కలిసిన పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది






**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను పదోన్నతి పొందిన మూడు వందల మంది ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) ఏఆర్ ఎస్సైలు మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో బెటాలియన్ ఐజీపీ శ్రీమతి బి. రాజకుమారితో నేతృత్వంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రభుత్వం మూడు వందల మంది హెడ్ కానిస్టేబుళ్లను ఏఆర్ ఎస్సైలుగా ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విదితమే. 2014-19 మధ్య కాలంలో సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ సిబ్బందికి పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, సాంకేతిక కారణాలు, ఎన్నికల నియమావళి కారణంగా ఏపీఎస్పీ సిబ్బందికి పదోన్నతులు నిలిచిపోయాయి. 12 రోజుల పదోన్నతి శిక్షణ పూర్తి చేసుకున్న ఏఆర్ ఎస్సైలు మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ వారికి అభినందనలు తెలిపారు. ఒకేసారి మూడు వందల మందికి పదోన్నతులు రావడం అత్యంత అరుదైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అధికారులు నీతి, నిజాయితీలతో, కర్తవ్య స్ఫూర్తితో, సేవాభావంతో పని చేయాలని డీజీపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ప్రమోషన్ వారి కఠోర శ్రమకు గుర్తింపుగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడానికి ఒక అవకాశమని పేర్కొన్నారు. ప్రమోషన్ పొందిన సిబ్బంది తమ విధుల్లో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో పనిచేసి, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని డీజీపీ ఆకాంక్షించారు. మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో గార్డుల కోసం నూతనంగా నిర్మించిన "సెరిమోనియల్ గార్డ్ రూమ్"ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీసు ఉన్నతాధికారులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీలు రవిశంకర్ అయ్యన్నార్, ఐపీఎస్, రాజీవ్ కుమార్ మీనా ఐపీఎస్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హా, ఐపీఎస్, అదనపు డీజీ శాంతి భద్రతలు ఎన్. మధుసూదన్ రెడ్డి ఐపీఎస్, ఏపీఎస్పీ బెటాలియన్స్ ఐజీపీ రాజకుమారి, ఐజీపీలు రవిప్రకాష్, ఆకే రవికృష్ణ ఐపీఎస్ మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



జైనుల ఆధ్యాత్మిక గురువు మహావీర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## అమరావతి క్వాంటం హబ్ రానున్న రోజుల్లో ఉత్తమ క్వాంటం హబ్‌గా నిలుస్తుంది





**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపి సచివాలయంలో మంగళవారం జరిగిన అమరావతి క్వాంటం వ్యాలీ- క్వాంటం హార్డ్ వేర్ ఉత్పత్తి ఎకోసిస్టమ్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ డా.జెవిబి రెడ్డి మాట్లాడుతూ విజనరీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలో ఏర్పాటైన నేషనల్ క్వాంటం మిషన్ కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ సియం చంద్ర బాబు నాయుడు అమరావతి క్వాంటం మిషన్ ద్వారా గొప్ప చొరవ చూపడం అభినందనీయమని కొనియాడారు. ఐబియం, టిసిఎస్ తదితర సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం టెక్నాలజీకి అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నారని ఇప్పటికే వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్వాంటం మిషన్‌కు జాతీయ క్వాంటం మిషన్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 14వ తేదీన క్వాంటం కంప్యూటర్ టెస్టింగ్‌కు అమరావతిలో ఏర్పాట్లు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనేక లీండింగ్ కంపెనీలు, స్టార్టప్‌లు దీనిలో భాగస్వామ్యం అవుతున్నాయని రానున్న రోజుల్లో అమరావతి క్వాంటం మిషన్ దేశంలో ఉత్తమ క్వాంటం హబ్‌గా నిలుస్తుందని జెవిబి రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ క్వాంటం మిషన్ అపెక్సు కమిటీ చైర్మన్ మరియు మద్రాసు ఐఐటి డైరెక్టర్ ప్రొపెసర్ వి.కామకోటి ఈసమావేశానికి వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ అమరావతి క్వాంటం మిషన్ ఐబియం, టిసిఎస్‌ల భాగస్వామ్యంతో మెరుగైన ఆపరేషనల్ లింకేజి కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. రానున్న మూడేళ్ళలో వెయ్యికి పైగా స్టార్టప్ కంపెనీలు ఇక్కడకు రానున్నాయని చెప్పారు. అందుకు అనుగుణంగా అమరావతి క్వాంటం వ్యాలీలో ఇంటిగ్రేటెడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతేగాక వాటికి తగిన ప్రోత్సాహకాలను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అమరావతి క్వాంటం మిషన్ ప్రస్తుత స్థితి మరియు రోడ్డు మ్యాప్ గురించి స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సివి శ్రీధర్ వివరిస్తూ 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 క్వాంటమ్ హబ్ లలో ఒకటిగా అమరావతి క్వాంటం మిషన్ నిలవాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్టు పేర్కొన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీలో 8 టవర్లతో కూడిన భవనాలను నిర్మించడం జరుగుతోందని వివరించారు. ఏప్రిల్ 14వ తేదీన మేధాటవర్ మరియు ఎస్ఆర్ఎంలో క్వాంటం కంప్యూటర్ టెస్టింగ్ జరుగుతుందని అన్నారు. అక్టోబరు నాటికి ఇన్నోవేషన్ సెంటర్ కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈరౌండు రౌండ్ టేబుల్ సమావేశానికి దేశ వ్యాప్తంగా అన్నిలీండింగ్ కంపెనీల ప్రతినిధులు వచ్చారని తెలిపారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ మరియు అమరావతి క్వాంటం మిషన్ ఎక్సపర్ట్ కమిటీ చైర్మన్ ప్రొపెసర్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా 8 టవర్లను నిర్మిస్తుండగా వాటిలో 2 టవర్లను ప్రత్యేకంగా క్వాంటం టెక్నాలజీ హార్డవేర్ ఆపరేషనల్ సిస్టమ్ కోసం నిర్మిస్తున్నారని చెప్పారు. క్వాంటం హార్డవేర్ ఉత్పత్తి ఇకో సిస్టమ్‌కు సంబంధించిన రౌండ్ టేబుల్ చర్చలో క్యూబీట్స్ ప్రతినిధి మల్లిఖార్జున్ మాట్లాడుతూ తమ సంస్థ డీప్ టెక్నాలజీ, పొజిషనింగ్ నావిగేషన్ మరియు శిక్షణ,లేజర్ అప్లికేషన్, సెమీకండక్టర్ వంటి అంశాల్లో పని చేస్తుందని తెలిపారు.

క్వాంటం ఎఐ గ్లోబల్ ప్రతినిధి సంజయ్ చిత్తూరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని క్వాంటం కంప్యూటర్ నిపుణిగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఇంకా ఈరౌండ్ టేబుల్ సమావేశంలో సిడాక్ ప్రతినిధి మాగేశ్ యధిరాజన్,డిడాట్ ప్రతినిధి డా.రాజకుమార్ ఉపాధ్యాయ, క్యుబిట్ ఫోర్సు ప్రతినిధి డా.వెంకట సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొపెసర్ సతీష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం





**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ డి.నాగేశ్వరరావు, సహాయ సమాచార ఇంజనీర్ టి.నాగేశ్వరరావుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత, చీఫ్ ఇంజనీర్ ఓ.మధుసూదన్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులు శాఖాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. డి.నాగేశ్వరరావు, టి. నాగేశ్వరావులు గత 38 ఏళ్లుగా శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారని, క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిబద్ధతతో విధులు నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. పూర్వపు రోజుల్లో మారుమూల గ్రామాలకు వెళ్లి రేడియో, టీవీ సెట్లను రిపేర్ చేయడం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడంలో వారికున్న అంకితభావాన్ని వక్తలు ప్రశంసించారు. ప్రజలతో, తోటి అధికారులతో మంచి సమన్వయం పాటిస్తూ, క్లిష్ట సమయాల్లో తక్షణమే స్పందించే తత్వం వారి ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించి, వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని సహోద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ.సూర్యచంద్రరావు, డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్రరావు, డి రమేష్, పి.వెంకట్ రాజ్ గౌడ్, ఆర్ఐఈలు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు, సహాయ సంచాలకులు నారాయణ రెడ్డి, రాజశేఖర్, వీరభద్రరావు, తిరుపాల్, మోహన్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ సుదర్శన్, జే ఏ ఓ నాగరాజు, పీఆర్వో రాంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బుచ్చిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**- వవ్వేరు బ్యాంకు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి శంకుస్థాపన - టిడిపి ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ సీనియర్ కార్యకర్తలకు సన్మానం - పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలకు మెమెంటోల ప్రధానం - కార్యకర్తలసమష్టి కృషి ఫలితమే 54 వేల ఓట్ల మెజారిటి - కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు - కార్యకర్తలకు ఏ సమస్య వున్నా నా దృష్టికి తీసుకు రండి - నాడు ఎన్టీఆర్ పునాది వేస్తే తెలుగుదేశం పార్టీకి వ్యవస్థాగత రూపం యిచ్చింది మాత్రం చంద్రబాబు నాయుడు - వారసత్వం అంటే ఆస్థులు పంచుకోవడం కాదు తాత, తండ్రుల ఆశయాలు సాధించడం అని నిరూపించారు యువనేత లోకేష్ - టీడీపీ 44 వ ఆవిర్భావ వేడుకలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**బుచ్చి /కోవూరు, (రాజధాని వార్తలు):** తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రస్థానానికి 44 ఏళ్లు పూర్తయ్యాయనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్వహించిన తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని వవ్వేరు సహకార బ్యాంకు సమీపంలో ఆమె తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆమె టిడిపి ఆవిర్భావం నుంచి కష్టపడ్డ సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలకు మెమెంటోల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మార్చి 29 1982 తెలుగు జాతి చరిత్రను మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో ఎన్టీఆర్ సృష్టించిన ఆరు అక్షరాల ప్రభంజనం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. పేదల కోసం 2 కిలో బియ్యం, పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు దేనన్నారు. నాడు ఎన్టీఆర్ పునాది వేస్తే టిడిపికి వ్యవస్థాగత రూపం ఇచ్చి 30 ఏళ్ల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఐటి నిపుణులుగా తెలుగువారు వున్నారంటే చంద్రబాబు నాయుడు విజన్ వల్లే సాధ్యమైందన్నారు. పార్టీని నెక్స్ట్ జనరేషన్‌కు అనుసంధానం చేయడంలో యువనేత నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రశంసించారు. వారసత్వం అంటే ఆస్తులు పంచుకోవడం మాత్రమే కాదని ప్రజలకు మేలు చేయాలన్న తాత, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అని లోకేష్ నిరూపిం చారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా యువనేత లోకేష్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారని ప్రశంసించారు. అధికా రంలో ఉన్నా లేకున్నా పసుపు జెండాను గుండెలకు హత్తుకున్న ప్రతి కార్యకర్త సేవలను పార్టీ గుర్తిస్తుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ అండగా ఉండి ఆదుకుంటానాని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కార్యకర్తలకు భరోసా యిచ్చారు. టిడిపి స్థానికంగా ఎన్ని గ్రూపులున్నా పార్టీ సత్తా చాటి చెప్పే సమయం ఆసన్నమైతే తామంతా ఒకే కుటుంబం అన్న ఐకమత్యం తెలుగుదేశం కార్యకర్తలలో గత ఎన్నికల సందర్భంగా చూశానన్నారు. కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే తానూ 54 వేల మెజారిటీతో విజయం సాధించగలిగానన్నారు. తెలుగుదేశం పార్టీకి పుట్టినిల్లు లాంటి కోవూరు నియోజకవర్గంలో టిడిపి వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ విగ్రహం లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు పట్టణాలలో త్వరలోనే విగ్రహ నిర్మాణాలు పూర్తి చేసి టిడిపి అధినేతలు చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో ప్రారంభోత్సవం చేయిస్తామన్నారు. నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతకు సంబంధించి నాయకులు మరియు కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వి ఎన్ శేఖర్ రెడ్డి విడవలూరు మండ లం టీడీపి అధ్యక్షులు ఏటూరు హరిరెడ్డి. బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు. కటారి సుబ్రహ్మణ్యం, విన్నకోట రాఖీ, ఇంతా మల్లారెడ్డి. కోవూరు టీడీపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్రెడ్డి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతులతోనే అభివృద్ధి సాధ్యం

**- కొడవలూరు టీడీపి మాజీ మహిళా అధ్యక్షురాలు సి హెచ్ కామాక్షి యాదవ్**





**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంప తులతోనే అభివృద్ధి సాధ్యం అని కొడవలూరు మండల మాజీ మహిళా అధ్యక్షురాలు సి హెచ్ కామాక్షి యాదవ్ అన్నారు. రాజకీయాల్లో రాకముందే వీపీఆర్ దంపతులు ఎన్నో సేవా కార్యక్రమంలను చేపడుతున్న నేపథ్యంలో రాజకీయాల్లో దిగారని కామాక్షి యాదవ్ అన్నారు. సీఎం చంద్రబాబు సారధ్యములో ఏపీలో సంక్షేమము అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. ఇందులో భాగంగా కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలు ఎనలేని సేవలు అందిస్తుందని అన్నారు. విద్య, వైద్యము, త్రాగునీరు లాంటి సంక్షేమ కార్యక్రమంలను వీపీ ఆర్ ట్రస్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చేస్తుండడం పట్ల ప్రజలు దృష్టిలో ఉన్నతమైన స్థాయి వీపీఆర్ దంపతులకు పెరిగింది అని అన్నారు. ఎవరు చేయని అభివృద్ధిని కోవూరులో మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ నిరంతరం ప్రజలకు సేవ చేసే పనిలోనే ప్రశాంతి రెడ్డి పట్టు సాధిస్తుందని అన్నారు. ఇలాంటి నేతలు కోవూరుకు రావడం మన అందరి అదృష్టంగా భావించాలి అని అన్నారు. చరిత్రలో ఏ ఎమ్మెల్యే కూడా అనతి కాలములో నియోజకవర్గం ఎక్కువసార్లు పర్యటన చేసి ప్రతి కార్యక్రమంలను చేపట్టడం పట్ల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

తన కుటుంబము నాటి నుండి నేటి వరకు టీడీపి లోనే కొనసాగుతున్నామని కామాక్షి యాదవ్ అన్నారు. తన తండ్రి ఒట్టురు కోటేశ్వరరావు కొడవలూరుకు ఆనాడు ఎంపీటీసీగా టీడీపి ప్రభుత్వంలో చేసారని ఆమె గుర్తు చేసారు. రానున్న రోజుల్లో టీడీపి దేశ స్థాయిలో బలమైన పార్టీగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఏది ఏమైనా కోవూరు నియోజకవర్గం అభివృద్ధిలో మాత్రం ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పుణ్యం అంటూ ముందుకు సాగుతోందని గుర్తు చేసారు.

# వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన అమలు వివరాలు తెలియజేయండి

**- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న**



**ఢిల్లీ /నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశంలో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రాల వారీగా ఆంధ్రప్రదేశ్‌తో సహా అమలు స్థితి తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సదరు పథకం అమలు కోసం కేటాయించిన, విడుదల చేసిన మొత్తం నిధుల వివరాలు, ఈ పథకం కింద ప్రస్తుతం సహాయం పొందు తున్న వారి సంఖ్య, జాతీయ ఉత్పాదక మిషన్ అమలులో ఈ పథకం ఇప్పటివరకు చూపిన ప్రభావం వంటి అంశాలపై వివరాలు కోరారు. పి.ఎం.వి.బి.ఆర్.వై పథకం కింద లభించే ప్రయోజనాలపై అవగాహన పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం, అన్ని రంగాలలో, ముఖ్యంగా ఉత్పాదక రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ఉపాధి కల్పనను ప్రోత్సహించడానికి, ఉపాధి అవకాశాలను పెంచడానికి, సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' అనే పేరుతో ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని 15 ఆగస్టు 2025న ప్రారంభించిందన్నారు. ఈ పథకానికి 01.08.2025 నుండి 31.07.2027 వరకు రెండు సంవత్సరాల రిజిస్ట్రేషన్ కాలపరిమితి ఉండగా, 99,446 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద 2 సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ పథకం డిమాండ్ ఆధారితమైనదని, అందువల్ల, ఆంధ్రప్రదేశ్‌తో సహా ఏ రాష్ట్రానికి/కేంద్రపాలిత ప్రాం తానికి ముందుగా నిర్దేశించిన ఆర్థిక కేటాయింపులు లేవన్నారు. మార్చి 24వ తేదీ నాటికి, దేశవ్యాప్తంగా ఈ పథకం కింద 5.07 లక్షల సంస్థలు నమోదు చేసుకోగా.. ఆంధ్రప్రదేశ్‌లో 16,912 సంస్థలు నమోదు అయ్యాయన్నారు. ఈ పథకం నిబంధనలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. దాంతోపాటు రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశాల ద్వారా EPFO, ESIC, CLC అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి వర్క్‌షాప్‌లు, వెబినార్‌లు, వాటాదారుల సమావేశాలను నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ పథకానికి సంబంధించిన అన్ని ప్రక్రియలను సులభతరం చేయడానికి, లబ్ధిదారులను, రంగాల వారీగా పురోగతిని పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక పోర్టల్ అందుబాటులో ఉందన్నారు.

# జిల్లాలో 197 తాగునీటి పనులకు రూ.103.38 కోట్లు మంజూరు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**- గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు - గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా సురక్షితమైన తాగునీరు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో తాగునీటి ఎద్దడిని పూర్తిగా నివారించేందుకు 197 తాగునీటి పనులకు రూ. 103.38 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డెవలప్‌మెంటు పథకంలో భాగంగా పూర్వోదక స్కీమ్ (జల్‌జీవన్ పథకం) అనుసంధానంతో ఈ నిధులను జిల్లాలోని తాగునీటి పథకాలకు కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొన్న గ్రామాల్లో తాగునీటి పథకాల రిపేర్లు, ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ఏర్పాటు, ఓవర్‌హెడ్ ట్యాంకుల రిపేర్లు, నూతన ట్యాంకుల నిర్మాణం, నిరుపయోగంగా ఉన్న సమగ్ర గ్రామీణ నీటి పథకాలను పునరుద్ధరించుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి ఇంటికి కూడా సురక్షితమైన మంచి నీటిని అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ చెప్పారు. ఈ పనులన్నింటిని కూడా 2026 డిసెంబరులోగా పూర్తి చేసేందుకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో 36 పనులకు 13.43 కోట్లు, గూడూరు నియోజకవర్గంలో 16 పనులకు 7.44 కోట్లు, కావలి నియోజవర్గంలో 2 పనులకు 14.76 కోట్లు, కోవూరులో 34 పనులకు 22.26 కోట్లు, నెల్లూరు రూరల్ 13 పనులకు 4.11 కోట్లు, సర్వేపల్లి 44 పనులకు 13.26 కోట్లు, ఉదయగిరి 40 పనులకు 23.72 కోట్లు, వెంకటగిరి 12 పనులకు 4.36 కోట్లు మొత్తం 103.38 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.

# క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌లో ముళ్ళ పొదలు తొలగింపు



**గూడూరు, (రాజధాని వార్తలు):** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా క్రైస్తవ బరియల్ గ్రౌండ్ ముళ్ళ పొదలతో నిండి ఉండడతో శుభ్రం చేయించాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్‌ను గూడూరు టౌన్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ త్వరగా స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆదేశాలతో కమిషనర్ వెంకటేశ్వర్లు సోమవారం ముళ్లపొదలు తొలగించి శుభ్రం చేయించడం సంతోషకరమన్నారు. కమీషనర్ రెండు రోజులుగా జెసిబిని పంపించి క్లీన్ చేయించడం జరిగింది. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి బరియల్ గ్రౌండ్ క్లీన్ చేయించేందుకు చర్యలు తీసుకున్న మా శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు మా గూడూరు క్రైస్తవ సోదర, సోదరీల పక్షమున, గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ తరపున హృదయపూర్వకంగా దేవుని నామమున వందనాలు తెలియచేయుచున్నామని గూడూరు మాజీ కౌన్సిలర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు టి.ఇశ్రాయేల్ కుమార్, గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బక్కా రత్న శేఖర్, సెక్రటరీ వేల్పుల ప్రభుదాస్, పాస్టర్ ధన్యాసి విజయకుమార్, బరియల్ గ్రౌండ్ ఇంచార్జ్ పాస్టర్ కిషోర్ కుమార్‌లు పేర్కొన్నారు.

# పి–4 దాతలకు ఎమ్మెల్యేచే ఘన సన్మానం

**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం పేదలను ధనికులు దత్తత తీసుకుని అభివృద్ధి చేసేలా తీసుకొచ్చిన పి- 4 కార్యక్రమం మొదలు పెట్టి సంవత్సరం పూర్తి అవుతున్న సంద ర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు దాతలుగా వ్యవహరించిన వారికి ప్రభుత్వం అందించిన అవార్డులను మునిసిపల్ కార్యాలయం నందు సమావేశంలో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలెక్షన్ సమయంలో మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. అందులో భాగంగా పేదలను ధనికులు దత్తత తీసుకునే కార్యక్రమంలో భాగంగా పి - 4ను ప్రారంభించారు. పెన్వర్ సీ ప్రొడక్ట్స్ యాజమాన్యం చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామం నందు హై స్కూల్‌లో అదనపు భవనం నిర్మించారు. అదేవిధంగా ద్విత్వ తుఫాను సమయంలో నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి నెల్లూరు గ్రామంలో ఉన్న పేదవారికి భోజనం, శానిటేషన్ తదితర లాంటివి అందించారు. సంయుక్త సేవా సంస్థ వారు పట్టణం పరిధిలో సెంట్రల్ లైటింగ్, నేమ్ బోర్డ్స్, ప్యాచ్ వర్క్స్ పనులు చేపట్టారన్నారు. వీరి సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి ఈరోజు అవార్డులను అందిస్తుందన్నారు. అలాగే నియోజకవర్గంలో ధనికులు ముందుకొచ్చి ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించి పేదలను ఆదుకోవాలని కోరారు.

# ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసాం

**- బడ్జెట్‌ను సక్రమంగా వినియోగించుకోవాలి : జిల్లా ఇంచార్జ్ మంత్రి - వంగలపూడి అనిత - పరిమిత వనరులతో సమర్ధవంతంగా పని చేయాలి - రాష్ట్ర వాస్తవ ఆర్ధిక పరిస్థితిని అవగాహన చేసుకోవాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం సాదించడానికి కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లక్ష్యం చేరాలి : జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి**








**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఆర్ధిక సంక్షోభం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసామని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమాలను రూపొందించుకోవాలని, నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2026-27 బడ్జెట్ అవుట్ రీచ్ - మండల వారీగా కేటాయింపు కార్యక్రమంపై అవగాహనా సదస్సును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి బడ్జెట్ అవుట్ రీచ్ లక్ష్యాలు - గత మరియు ప్రస్తుత పరిస్థితుల పై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కలిసి జిల్లాను ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు వేయవలసి ఉందని, ఇటీవల కల్లెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఉద్యానపంటల సాగుపై చక్కటి ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రికి వివరించారని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అప్పుడే నిధుల వృధాను నివారించి సక్రమంగా పనిచేయగాలుగుతామని తెలిపారు. ఖర్చు చేసిన నిధులకు వినియోగపత్రాలను కూడా అందజేయాలని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులకు వినియోగపత్రాలను ఇవ్వకపోవడం వలన కేంద్ర నిధులు గతంలో రాలేదని, అంతే కాకుండా రాష్ట్రం కేటాయించవలసిన వాటాను ఇవ్వకపోవడం వలన కూడా నిధులను రాబట్టలేక పోయామని అన్నారు. పథకాల అమలులో శాసన సభ్యులతో చర్చించి ప్రాధాన్యతలను నిర్ణయించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రానికి ఆదాయ వనరులు తగ్గిపోయాయని, పరిమిత వనరులతో సమర్ధంగా పని చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారులు కూడా ప్రజా సేవకులుగానే భావించి బాధ్యతగా పని చేయాలనీ తెలిపారు. జిల్లా పెర్ కాపిటల్ ఆదాయాన్ని పెంచాల్సి ఉందని, ఉద్యాన సాగు ద్వారా ఇది సాధ్యమవుతుందని అన్నారు. బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఆర్ధిక వాస్తవ పరిస్థితుల్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉద్దేశ్యమని, ఇటువంటి ప్రయత్నం మొట్టమొదటి సారి చేయడం విశేషం అని అన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలనే స్వయం ఉపాధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రతి ఒక్క వ్యాపారవేత్త మరో 10 మందికి ఉద్యోగాలు కల్పించగలరని అన్నారు. జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా రాష్ట్ర, జిల్లా ఆర్ధిక పరిస్తితుల్ని వివరించారు. ఆర్ధిక అవాంతరాలు ఉన్నప్పటికీ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లా 15 శాతం గ్రోత్ సాధించాలని లక్ష్యంగా పని చేస్తున్నామని, అయితే అన్ని శాఖలు కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధిస్తే అనుకున్న 15 శాతం సాధ్యమవుతుందని తెలిపారు. 15 శాతం వృద్ధి సాధించడానికి మౌలిక వసతులు ముఖ్యమని, అలాగే పన్నుల సేకరణ శాఖలు శత శాతం పన్నులు వసూలు చేయాలనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, రుణాలను శత శాతం వినియోగించుకోవాలని, అప్పుడే కేంద్ర నిధులు విడుదల అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రాం లక్ష్యాలు, రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థ - గత మరియు ప్రస్తుత పరిస్థితి, తీవ్రమైన ఆర్ధిక పరిమితుల మధ్య సాధించిన ఘనమైన విజయాలు, బడ్జెట్ 2026-27 కీలక ముఖ్యాంశాలు, జిల్లాకు, నియోజకవర్గానికి, శాఖలకు కేటాయించిన నిధులపై సవివరంగా వివరించారు.

**జిల్లా సంక్షేమ పథకాలకు కేటాయింపు :**

జిల్లాకు సంక్షేమ పథకాల కోసం 2,265 .77 కోట్ల రూపాయలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ టి ఆర్ భరోసా కోసం రూ. 1,417.77 కోట్లను, తల్లికి వందనం కోసం 341.95 కోట్లను, అన్నదాత సుఖీభవ కోసం 325.63 కోట్లు, దీపం -- 2 క్రింద 118.62 కోట్లు, స్త్రీ శక్తీ - మహిళలకు ఉచిత బస్సు పథకం కు 30.37 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో పథకానికి 24.14 కోట్లు, మత్స్యకార భరోసాకు 7.60 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

**నియోజక వర్గాల వారీగా కేటాయింపు :**

ఈ బడ్జెట్ నందు బొబ్బిలి నియోజకవర్గానికి రూ. 325.94 కోట్లు, చీపురుపల్లి నియోజకవర్గానికి 297.43 కోట్లు, గజపతి నగరం నియోజకవర్గానికి 427.43 కోట్లు, నెల్లిమర్ల నియోజకవర్గానికి 366.18 కోట్లు, రాజాం నియోజకవర్గానికి 301.92 కోట్లు, సాలూరు నియోజకవర్గానికి 63.47 కోట్లు, శృంగవరపు కోట నియోజకవర్గానికి 554.95 కోట్లు, విజయనగరం నియోజకవర్గానికి 765.68 కోట్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**శాఖల వారీగా కేటాయింపు :**

గ్రామీణ అభివృద్ధి శాఖకు 811.48 కోట్లు, వైద్య విద్య శాఖకు 350 కోట్లు, పోలవరం ప్రాజెక్ట్‌కు 302.88 కోట్లు, ప్రజా రవాణా శాఖకు 186.53 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు 185.69 కోట్లు, బలహీన వర్గాల గృహ నిర్మాణానికి 155.73 కోట్లు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖకు 149.96 కోట్లు, కుటుంబ సంక్షేమ శాఖకు 125.59 కోట్లు, పాటశాల విద్యా శాఖకు 118.89 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు డా.సూర్యనారాయణ రాజు, గాదె శ్రీనివాసులు నాయుడు, కావాలి గ్రీష్మ, ఇందుకూరి రఘురాజు, శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు,నాగ మాధవి , అదితి గజపతి రాజు, కోళ్ళ లలిత కుమారి, బేబీ నాయన, జిల్లా ఎస్.పి ఏ.ఆర్. దామోదర్, కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ, డి సి సి బి చైర్మన్ నాగార్జున, మార్కెట్ చైర్మన్ బంగారాజు, ముఖ్య ప్రణాళికాధికారి బాలాజీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరం జలాశయంలో విద్యార్థి విషాద మృతి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి ప్రాణాలు కోల్పోయిన ఇంజనీరింగ్ విద్యార్థి. ఆనందపురం మండల పరిధిలోని గంభీరం జలాశయంలో జరిగిన విషాద ఘటనలో ఒక ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. నక్కపల్లి మండలం కాగిత గ్రామానికి చెందిన మలిజెడ్డి దీక్షిత్ (24) తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తూ జీవనోపాధి నిర్వహిస్తున్నాడు. ఇతని తమ్ముడు మలినెడ్డి నితిన్ మధురవాడలోని సామాజిక సంక్షేమ బాలుర నివాస గృహంలో నివసిస్తూ తగరపువలసలో ఉన్న అవంతి ఇంజనీరింగ్ విద్యాసంస్థలో కంప్యూటర్ విద్య విభాగంలో మూడవ సంవత్సర విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం సుమారు అయిదు గంటల సమయంలో రాజేష్ అనే వ్యక్తి దీక్షిత్‌కు దూరవాణి ద్వారా సమాచారం అందజేస్తూ, నితిన్ ఆనందపురం మండలంలోని గంభీరం జలాశయం వద్ద ఈతకు వెళ్లి నీటిలో పడి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందుకున్న వెంటనే దీక్షిత్ విశాఖపట్నంలోని కింగ్ జార్జి వైద్యశాల మృతదేహాల భద్రగారానికి చేరుకున్నాడు. అక్కడ నితిన్ సహపాఠులు తెలిపిన వివరాల ప్రకారం, వారు అందరూ కలిసి అదే రోజు మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో నివాస గృహ అధికారి అనుమతి లేకుండానే ఆటోలో గంభీరం జలాశయానికి బయలుదేరారు. సాయంత్రం సుమారు నాలుగు గంటల ఇరవై నిమిషాల సమయంలో అక్కడికి చేరుకున్న తరువాత కొంతమంది ఈతకు దిగగా, నితిన్ మాత్రం జలాశయానికి ఆనుకుని ఉన్న సిమెంటు గోడపై కూర్చుని ఉన్నాడు. ఈ సమయంలో అనుకోకుండా అదుపు తప్పి నీటిలో పడిపోయినట్లు వారు వివరించారు. అతడిని రక్షించేందుకు స్నేహితులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. కొంతసేపటి తరువాత కలిసి నీటి నుంచి బయటకు తీసి చూసేసరికి అతని ముక్కు నుంచి రక్తస్రావం జరుగుతుండటాన్ని గమనించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని పరిశీలించి అప్పటికే నితిన్ మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని విశాఖపట్నంలోని కింగ్ జార్జి వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై ఆనందపురం పోలీస్ స్టేషన్ వర్గాల ఆదేశాల మేరకు ఉప పరిశీలకుడు శివ ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి, మృతదేహానికి ఈరోజు మృతదేహ పరీక్ష నిర్వహించిన అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# కోవ్వూరులో రైతుల వద్దకే మంత్రి నాదెండ్ల మనోహర్

**- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో ధాన్యం కళ్లాలను స్వయంగా పరిశీలించిన మంత్రి నాదెండ్ల - ధాన్యం కొనుగోలుపైరైతులతో ముఖాముఖి - 22 శాతం వరకు తేమ ఉన్నా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని భరోసా ఇచ్చారు - ధాన్యం ఆరబెట్టుకునేందుకై రైతులకు మొబైల్ డ్రైయర్ల అందచేసేందుకు మంత్రి హామీ - గోనె సంచుల సరఫరా, ధాన్యం రవాణా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం**










**కోవ్వూరు, (రాజధాని వార్తలు):** రైతులకు న్యాయం చేసే విషయంలో ప్రభు త్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ధాన్య సేకరణలో ఎక్కడా జాప్యం జరగకూడదని, రైతులకు ఇబ్బంది కలిగించవద్దని అధికారులనుమంత్రి కోరారు రైతన్నను అన్ని విధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కోవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి మేరకు కోవ్వూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలోని ధాన్యం కల్లాలను మంత్రి స్వయంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించిన మంత్రి, రైతులతో నేరుగా మాట్లాడి అధికారుల పనితీరు, మిల్లర్ల సహకారంపై ఆరా తీశారు. ధాన్యం సేకరణలో తాము ఎదుర్కొంటున్న గోనె సంచుల కొరత, ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత లాంటి ప్రధాన సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ ఇకపై ఇకపై గోనె సంచుల కొరత ఉండదని రైతులకు సరిపడా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు తమకు నచ్చిన ఏ మిల్లుకైనా ధాన్యాన్ని తరలించుకోవచ్చని సూచించారు. 22 శాతం వరకు తేమ ఉన్నా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ధాన్యం ఆరబెట్టుకోవడంలో ఇబ్బందులు కలగకుండా రైతులకు మొబైల్ డ్రైయర్లు అందుబాటులోకి తెస్తామన్నారు.

రైతులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని ధాన్య సేకరణలో ఎక్కడా జాప్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవ్వూరు నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని డెల్టా రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి చెప్పగానే ఆయన స్పందించడం సంతోషకరమన్నారు. తన విజ్ఞప్తి మేరకు స్వయంగా కల్లాల వద్దకే వచ్చి రైతులకు ధైర్యం చెప్పిన మంత్రికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటిం గ్, పౌరసరఫర మరియు వ్యవసాయ శాఖ అధికారులు పెన్నా డెల్టా చైర్మెన్ గోపిరెడ్డి మండలం టీడీపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, మండలం టీడీపి నేత ఇంతా మల్లారెడ్డి రైతులతో పాటు స్థానిక తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ దృఢమైంది

**- విడవలూరు మండలం టీడీపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరిరెడ్డి**



**విడవలూరు, (రాజధాని వార్తలు):** దివంగత నేత మాజీ సీఎం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపి పార్టీ ఎంతో దృడమైందని పసుపు జెండా ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయిందని టీడీపి పార్టీ తోనే సమగ్రాభివృద్ధి జరుగుతుంది అని విడవలూరు మండలం టీడీపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరిరెడ్డి అన్నారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ టీడీపి పార్టీ స్థాపించి 44 సంవత్సరంలు పూర్తి చేసుకొన్న నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవములలో భాగంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతులు మీదుగా తాను మెమంటోను తీసుకోవడం శుభపరిణామం అని అన్నారు. ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు రాష్ట్రమును అభివృద్ధి పథములో నడిపిస్తున్నారని అధినేతలకు తాను కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా తన వంతు తాను పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు జరుగుతుంది అని ఏటూరు అన్నారు. ఇటీవల వావిల్ల గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ప్రారంభం కూడా చేసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## నేతన్నల లోగిళ్లలో వెలుగులు

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధిపథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంసిద్ధంగా ఉన్నారు. చేనేత అంటే కేవలం వస్త్రమే కాదు.. లక్షల కుటుంబాలతో పెనవేసుకుపోయిన పోగు బంధం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఓ భాగం. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది ఆధారపడేది చేనేత రంగం పైనే. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వదేశీ ఉద్యమం తరువాత చేనేత, ఖాదీ వస్త్రధారణ దేశ ప్రజల్లో నిత్యకృత్యమైపోయింది. ఇంతటి కీలకమైన రంగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అయిదు లక్షల కుటుంబాలకు పైగా ఉపాధి పొందుతున్నాయి. అందుకే, టీడీపీ ప్రభుత్వం నాటి నుంచీ చేనేత పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ 'కూడు-గూడు-గుడ్డ' నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్టైల్స్ పాలసీలు అమలుచేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో చేనేత రంగానికి స్వర్ణయుగం. త్రిఫ్ట్ పథకాన్ని అమలు చేసి, ప్రభుత్వం అందించే వాటాను పెంచారు. పవర్ టారిఫ్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. 2014-19లో రూ.50.15 కోట్లతో 54 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఆ తరవాత, 2024లో చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. ఆయన దిశా నిర్దేశంలో అధికారులతో కలిసి చేనేత, జౌళిశాఖ మంత్రిగా ఎన్నో పథకాలు రూపొందించాను. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పింఛను మొత్తం పెంచాం. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచాం. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్‌లోనూ రూ.5 కోట్ల చొప్పున కేటాయిస్తూ వస్తున్నాం. క్యాష్ క్రెడిట్ పథకం కింద సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నాం. కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా--ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. ఆప్కోలో ఫోన్‌పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టాం. ఈ-కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నాం. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన సంస్కరణలు (డిజిటలైజేషన్)కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు లభించింది. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతోంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నాం. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుంది. 1,04,000 వరకూ చేనేత కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ పథకం అమలైతే నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందనడంలో సందేహం లేదు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పింఛను ఇస్తున్నాం. 15శాతం రాయితీపై ముడి సరుకు రాయితీ పథకం అమలు చేస్తున్నాం. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశాం. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వనున్నాం. రాష్ట్రంలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపునకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.14 కోట్లతో చీరాల, ఎమ్మిగనూరు, రాజాం-పొందూరులలో క్లస్టర్లు ప్రతిపాదించాం. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నాం. పిఠాపురంలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరు చేశాం. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నాం. ఆధునిక పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నాం.

# నాడు మాట ఇచ్చారు నేడు నిలబెట్టుకున్నారు

**- నేడు రూ.6 కోట్లతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ - పూర్తి వసతులతో 200 స్టాల్స్ ఏర్పాటుకు సన్నాహాలు - దేశంలో ప్రధాన నగరాలు చూసే విధంగా జైల్ రోడ్డు ఫుడ్ కోర్ట్ - పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎప్పుడు నిలుస్తుంది : దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం జైల్ రోడ్‌లోని ఫుట్ కోర్టు తొలగింపులు జరిగినప్పుడు చిరువర్తకులకు అండగా నిలిచి, మళ్లీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తానని మాట ఇచ్చిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తన మాటను నిలబెట్టుకున్నారు. ఫుడ్ కోర్టు వ్యాపారస్తులకు ఇచ్చిన హామీ మేరకు సోమవారం జైల్ రోడ్లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు రూ. 6 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. నాడు మాట ఇచ్చి నేడు మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ఔనత్యానికి ఫుడ్ కోర్ట్ వ్యాపారులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ వద్ద సుమారు 6 కోట్లతో అత్యాధునిక వసతులతో కూడిన ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలో ఉన్న ఒకవైపు కాకుండా మూడు వైపులా దాదాపు 200 షాపులతో దేశంలో ప్రధాన నగరాలు అన్ని ఇటువైపు చూసే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఫుట్ కోర్టు పెట్టడం వల్ల పేదలు రాత్రి ఉద్యోగాలు చేసే వారికి రాత్రి 12 గంటల వరకు ఇబ్బంది లేకుండా మంచి ఆహారం లభ్యమవుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేసిన కార్యకలాపాల వల్ల ఫుడ్ కోర్టు తీయాల్సి వచ్చింది, ఇప్పుడు అలా కాకుండా జీవీఎంసీ అధికారుల పర్యవే క్షణలో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. అధికారులే అర్హులమే నిర్ణయించి ఎవరికీ రెండు మూడు షాపులు లేకుండా పారదర్శకంగా చిరువర్తకులకు కేటాయిస్తారని తెలిపారు. పేదలు సామా జికంగా ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగానే చిరువ ర్తులకు ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసిందన్నారు. దీనికి వ్యాపారస్తులు కూడా సహకరించి సక్రమంగా తమ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఐదు లక్షల ఉద్యోగాలు విశాఖపట్నంకు రాబోతున్నాయని చెప్పారు. విశాఖపట్నం రాష్ట్రానికి ఒక గుండెకాయ ఉంటది కాబట్టి ఎలాంటి అభివృద్ధి అయినా ఇక్కడ నుంచి ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జీవీఎంసీ అధికారులు, ఫుడ్ కోర్ట్ వర్తకులు పాల్గొన్నారు.

# విశాఖలో దారుణం

**- ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు - ముక్కలు ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టిన వైనం - పోలీసులకు లొంగిపోయిన నిందితుడు**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలోని ఎల్వీ నగర్‌లో సభ్యసమాజం తల దించుకునే దారుణ ఘటన వెలుగు చూసింది. వివాహేతర సంబంధం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. క్షణికావేశంలో ప్రియురాలిని హతమార్చిన ఓ నేవీ టెక్నీషియన్, ఆపై ఆమె మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నౌకాదళంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న రవీంద్ర (35) అనే వ్యక్తికి మౌనిక (29) అనే యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివా హేతర సంబంధానికి దారి తీసింది. రవీంద్ర భార్య ఇటీవల పుట్టింటికి వెళ్లడంతో, ఆదివారం రాత్రి అతను మౌనికను తన ఫ్లాట్‌కు పిలిపించుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహంతో ఊగిపోయిన రవీంద్ర ఆమెను దారుణంగా హత్య చేశాడు. అనంతరం సాక్ష్యాధారాలను రూపుమాపే ప్రయత్నంలో భాగంగా మృతదేహాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి ఫ్రిజ్‌లో భద్రపరిచాడు. ఘటన జరిగిన తర్వాత భయాందోళనకు గురైన నిందితుడు రవీంద్ర నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తన నేరాన్ని అంగీకరించడంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఫ్రిజ్‌లో ఉన్న మృతదేహ భాగాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, మౌనిక తల కనిపించకపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# నకిలీ నేవల్ అధికారిగా నటించి ప్రజలను మోసం చేసిన వ్యక్తికి 12 సంవత్సరాల జైలు శిక్ష

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నేవల్ అధికారిగా నకిలీగా నటిస్తూ పలువురు అమాయకులను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన నిందితుడు గాడి సత్య సూర్య చలపతి రావు శశికాంత్‌కు గాజువాకలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి శ్రీలక్ష్మికి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిం చారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు నేవీ యూనిఫాం ధరించి తనను నేవల్ అధికారిగా పరిచయం చేసుకుంటూ, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్మెంట్ ఆర్డర్లు తయారు చేసి మోసాలకు పాల్పడ్డాడు. ఈ మేరకు 2016 సంవత్సరంలో న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.13/2016 కింద ఐపిసి సెక్షన్లు 419, 420, 468, 471 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణకు హాజరు కాకపోవడంతో 2017 సంవత్సరంలో నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయబడింది. అనంతరం నిందితుడు పరారీలో కొనసాగుతూ వచ్చాడు. చివరకు 2025 డిసెంబర్ నెలలో న్యూపోర్ట్ పోలీసులు నిందితుడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి గౌరవనీయ కోర్టులో హాజరు పరచగా, కోర్టు రిమాండ్ విధించింది. అప్పటి నుండి నిందితుడికి బెయిల్ మంజూరు కాకుండా విచారణ కొనసాగించబడింది. కేసులో సాక్ష్యాధారాలు, బాధితుల వాంగ్మూలాలు మరియు స్వాధీనం చేసుకున్న నకిలీ పత్రాల ఆధారంగా నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో గౌరవనీయ న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించి, బాధితులకు మొత్తం రూ.18,60,000/- పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దర్యాప్తు అధికారి మరియు ప్రాసిక్యూషన్ అధికారులను విశాఖపట్నం నగర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.




# సత్తెమ్మ అమ్మవారి భారీ అన్నదానం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వసంత నవరాత్రి మహోత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట పాత్రుల వీదిలో ఉన్న సత్తమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వైయస్సార్సీపి రాష్ట్ర అయ్యరక విభాగం అధ్యక్షులు ఆవాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న లక్ష్మీ నారాయణ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదానంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెదిరెడ్ల కృష్ణ, బడుగు ప్రసాద్, కర్రీ నారాయణ, కర్రీ ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్ల తిరుమలేష్, ఎలిశెట్టి శివాజీ, కర్రీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న "రన్ ఫర్ జీసస్" ప్రదర్శన




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండల పాస్టర్ అసోసియేషన్ నిర్వహించు "రన్ ఫర్ జీసస్" కార్యక్రమాన్ని క్రైస్తవ ప్రజలు విజయవంతం చెయ్యాలని సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాస్టర్ ఎ చంటి, డా.పి ఆనంద్ బాబులు అన్నారు. సోమవారం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమానికి సంభందించి బ్యానర్లు, జెండాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శుభ శుక్రవారం ఈస్టర్ ఆదివారంకు మధ్య వచ్చే పరిశుద్ధ శనివారం ఏప్రిల్ 4వ తేదీ కావడంతో శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక సిపిఎం హైస్కూల్ గ్రౌండ్ నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రారంభమవుతున్నట్టు చెప్పారు. బ్రౌన్ ప్లాట్ సెంటర్ పాత పోలీస్ స్టేషన్ సెంటర్ మీదుగా బుధవారపు సంత మార్కెట్, పెన్షన్ లైన్ మీదుగా మెహర్ కాంప్లెక్స్‌కి చేరుకొని అక్కడి నుంచి పెద్దాపురం రోడ్లో మఠం సెంటర్ మీదగా స్టేషన్ సెంటర్, రైల్వే స్టేషన్ వరకు వెళ్లి తిరిగి గాంధీ బొమ్మ సెంటర్, బాళ్ల మార్కెట్ సెంటర్ మీదుగా ఈ రన్ ఫర్ జీసస్ ప్రదర్శన కొనసాగి పాత పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చిలో కార్యక్రమం ముగిస్తుందన్నారు.కావున సామర్లకోట మండలంలోని క్రైస్తవ ప్రజలు, నాయకులు ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఏ స్టీవెన్ కింగ్, ట్రెజరర్ బిషప్ ఎం రాజేష్ కుమార్, అడ్వైజర్స్ బిషప్ టీ బ్లెస్సింగ్, డాక్టర్ వి జాన్, జాయింట్ సెక్రెటరీ ఏ పీటర్, పి ప్రభుదాస్, బిషప్ ఇమ్మానుయేల్ పాల్, బి సత్యానందం, ఎం రాజు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే పీ ఫోర్ ప్రధాన లక్ష్యం




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పేద ప్రజల అభివృద్ధి అభ్యున్నతి పీ ఫోర్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సోమవారం సాయంత్రం సామర్లకోట రైతు భవనంలో పెద్దాపురం ఆర్డీవో ఎన్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పి 4 తొలి వార్షికోత్సవ సమావేశములో ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామిలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంగారు కుటుంబాల పేరుతో పేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. పెద్దాపురం నియోజకవర్గంలో పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న లలిత ఇంట్రెస్ట్ అధినేత మట్టే అదీష్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ అధినేత శ్రీకృష్ణారావులను ప్రశంస పత్రాలతో అభినందిస్తూ, ఎమ్మెల్యే చినరాజప్ప ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఎంపీడీవోలు కాదా హిమామహేశ్వరి, కెవి సూర్యనారాయణ, తాసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు,మట్టే శ్రీనివా సరావు, ముసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, సరోజ వాసు, నూనె రామారావు, తోటకూర శ్రీనివాస్, బలుసు వాసు, తాతపూడి కృష్ణబాబు, స్థానిక నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పవన్ ఉస్తాద్.. ఆ క్లబ్‌లోకి చేరకపోయినట్లేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రీసెంట్‌గా రిలీజ్ అవ్వగా.. ఆ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా గబ్బర్ సింగ్ మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్‌తో మరోసారి పవన్ వర్క్ చేయడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అయితే ఆ అంచనాలకు తగ్గ ఫలితాన్ని ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద సాధించలేకపోయింది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఆ చిత్రం ఓపెనింగ్స్ బాగానే సాధించినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు థియేటర్లలో రెండు వారాలు పూర్తయ్యేలోపు సినిమా రన్ దాదాపు ముగిసే పరిస్థితికి చేరుకుంది. కంటెంట్ పరంగా వీక్‌గా ఉండటం, కథలో కొత్తదనం లేకపోవడం ప్రధాన కారణాలుగా అంతా చెబుతున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కనీసం రూ.100 కోట్ల మార్క్ దాటుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సుమారు రూ.92 కోట్ల గ్రాస్ వసూళ్లకే పరిమితమైందని సమాచారం. ఆదివారం రోజు కేవలం రూ.1.03 కోట్ల నెట్ వసూళ్లు మాత్రమే నమోదు కావడం, సోమవారం నాటికి అవి మరింత పడిపోవడం గమనార్హం. ముఖ్యంగా అర్బన్ సెంటర్లు, మల్టీప్లెక్సుల్లో సినిమా ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. అదే సమయంలో బాలీవుడ్ యాక్షన్ చిత్రం ధురంధర్: ది రివెంజ్ మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుండడం కూడా ఉస్తాద్ భగత్ సింగ్ కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అయితే పాత మాస్ ఫార్ములా సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ప్రేక్షకులు ఆశించినంతగా స్పందించలేకపోయారు. హరీశ్ శంకర్ తన స్టైల్‌లో మాస్ ఎలిమెంట్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టినప్పటికీ, ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు కంటెంట్ లేకపోవడం మైనస్‌గా మారింది. ఫ్యాన్స్‌కు కొంతవరకు ఎంటర్టైన్మెంట్ ఇచ్చినా, సాధారణ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో సినిమా విఫలమైందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. అలాగే పార్తిబన్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, పోసాని కృష్ణమురళి, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని దేవిశ్రీ ప్రసాద్ అందించగా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను తమన్ సమకూర్చారు. ఏదేమైనా భారీ అంచనాల మధ్య విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. పవన్ కళ్యాణ్ రేంజ్‌కు తగ్గ రికార్డులు నమోదు చేయడంలో విఫలమవడంతో, ఆ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరుతుందా అన్న ఆశ నెరవేరినట్లు కనిపించడం లేదు. ఇకపై వచ్చే ప్రాజెక్టులతో పవన్ కళ్యాణ్ తిరిగి స్ట్రాంగ్‌గా రీబౌండ్ అవుతారా అన్నది వేచి చూడాలి.


# నన్నెవ్వరూ ఆపలేరు.. ట్రోల్స్‌కు నిహారిక స్ట్రెయిట్ ఆన్సర్



మెగా ఫ్యామిలీ నుంచి యాంకర్‌గా ప్రయాణం మొదలుపెట్టి, నేడు సక్సెస్‌ఫుల్ నిర్మాతగా రాణిస్తున్నారు నిహారిక కొణిదెల. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై విభిన్నమైన కథలను తెరకెక్కిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, ఆమె తీసుకునే ప్రతి నిర్ణయంపై ఇండస్ట్రీలో ఏదో ఒక విమర్శ వినిపిస్తూనే ఉంది. తాజాగా తను నిర్మించిన 'రాకాస' సినిమా ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో ఈ విమర్శలపై నిహారిక చాలా ఘాటుగా స్పందించారు. నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఆ ఆసక్తికర విశేషాలు ఇప్పుడు చూద్దాం.. నిహారిక కొణిదెల నిర్మాతగా మారినప్పటి నుండి ఆమె అడుగులను ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. 'రాకాస' ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ తన ఆవేదనను, ధైర్యాన్ని ఒకేసారి బయటపెట్టారు. "నేను 'కమిటీ కుర్రాళ్ళు' చేసినప్పుడు 15 మంది కొత్తవాళ్లను ఎందుకు పరిచయం చేస్తున్నావు? తలనొప్పులు ఎందుకు? అని అడిగారు. తీరా అది హిట్ అయ్యాక, ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌తో 'రాకాస' తీస్తుంటే.. మళ్ళీ పాత తరహా సినిమాలే చేయొచ్చు కదా అని అడుగుతున్నారు. నేనేం చేసినా నన్ను అనేవాళ్లు ఉంటారు, కానీ నేను నమ్మిన పని చేస్తూనే ఉంటా" అని గట్టిగా చెప్పారు. నిహారిక తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను అన్నయ్య వరుణ్ తేజ్‌తో 'బరి' అనే పేరుతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కూడా విమర్శలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. "చిన్నవాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా, అప్పుడే అంత పెద్ద ప్రాజెక్ట్ ఎందుకు? ఫ్యామిలీ వాళ్లతో ఎందుకు చేస్తున్నావు?" అని కొందరు ప్రశ్నిస్తున్నారట. ఇక ఇలా ప్రతి విషయంలోనూ ఎదురవుతున్న అడ్డంకులను పక్కన పెట్టి, నిర్మాతగా తనకున్న విజన్‌తో ముందుకు సాగుతానని, ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఇక సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఇది ఒక హారర్ కామెడీ విజువల్ వండర్‌గా తెరకెక్కింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచాయి. విభిన్నమైన కథాంశాలను ఎంచుకోవడంలో నిహారికకు ఉన్న అభిరుచిని ఈ సినిమా మరోసారి నిరూపిస్తుందని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఇక విమర్శలను పక్కన పెట్టి కంటెంట్‌పై దృష్టి పెట్టే నిహారిక స్టైల్ ఈ సినిమాతో మరో విజయాన్ని అందుకుంటుందో లేదో చూడాలి. నిహారిక కొణిదెల కేవలం మెగా ఫ్యామిలీ ట్యాగ్‌తోనే కాకుండా, తన సొంత కష్టంతో నిర్మాతగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు. యూట్యూబ్, ఓటీటీ నుంచి మొదలై నేడు భారీ బడ్జెట్ సినిమాల వరకు ఆమె ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.


విమర్శకులు ఎన్ని మాటలన్నా, తన పని తాను చేసుకుంటూ పోతానన్న ఆమె క్లారిటీ చూస్తుంటే, భవిష్యత్తులో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 'రాకాస' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది..

# భార్య కోసం భలే ప్లాన్ చేసిన దళపతి విజయ్?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నికల్లో భారీ స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. తమిళనాట తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో విజయ్ కింగ్ మేకర్ అవుతాడని, తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వేళ విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతే కోర్టు మెట్లెక్కడం సంచలనంగా మారింది. చెన్నై సమీపంలోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేయడంతో తమిళ రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. అంతే కాకుండా విడాకులు కేసు విచారణ పూర్తయ్యే వరకు తనని విజయ్ నివాసంలోనే ఉండేలా అనుమతి ఇవ్వాలని మరో పిటీషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంగీత విడాకుల కేసుని ఆయుధంగా చేసుకుని విజయ్‌ని ఇరుకున పెట్టేందుకు అధికార, ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించడం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు విజయ్ నటించిన చివరి సినిమా జన నాయగన్ సెన్సార్ వివాదంలో చిక్కుకుని ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. దీనికి తోడు త్రిషతో సంబంధాలు అంటూ రాష్ట్ర బీజేపీ నాయకుడు విమర్శలు చేయడం, ఆ విమర్శలకు బలాన్ని చేకూరుస్తూ విజయ్, త్రిష కలిసి చెన్నైలో జరిగిన ఓ నిర్మాత తనయుడి పెళ్లి రిసెప్షన్ వేడుకకు హాజరు కావడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీనిపై ఇండస్ట్రీ వర్గాలే బాహాటంగా విమర్శలకు దిగడం తెలిసిందే. ఇదిలా ఉంటే తన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత కోసం భరణం కింద, తనకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తొద్దని విజయ్ పక్కాగా ప్లాన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల మీద నెలకు రూ.49 లక్షలు వడ్డీ ఆమె చేతికి అందేలా విజయ్ ప్లాన్ చేశాడట. ఇండియన్ బ్యాంక్‌లో ఆమె పేరు మీద రూ.25 కోట్లు ఎఫ్‌డీ చేశాడట. అంతే కాకుండా రూ.40 కోట్లు యాక్సిస్ బ్యాంక్‌లో ఎఫ్‌డీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.20 కోట్ల ఎఫ్‌డీ చేయించాడట. అంతే కాకుండా సంగీతకు 391 సవరల బంగారం ఇచ్చేశాడట. ఇంత పక్కాగా సంగీత కోసం విజయ్ ప్లాన్ చేశాడని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓవరాల్‌గా రూ.134 కోట్లు, 391 సవరల బంగారం భరణం కింద విజయ్ సంగీతకు ఇచ్చేశాడని కోలీవుడ్ టాక్. ఇదిలా ఉంటే ఇటీవల విజయ్ తన భార్యకు భరణం కింద రూ.200 కోట్లకు మించి ఇవ్వబోతున్నాడని, ఇప్పటికే దీనికి సంబంధించిన సెటిల్మెంట్ జరిగిందని ప్రచారం జరిగింది. ఆ ప్రచారాకి బ్రేక్ ఇస్తూ విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని సంప్రదించి కేసు ఫైల్ చేయించడంతో అదంతా ప్రచారమేనని తేలిపోయింది. తాజాగా వైరల్ అవుతున్న వార్తల్లోనూ నిజమెంతన్నది తెలియాలంటే విడాకులకు సంబంధించిన ఫైనల్ హియరింగ్ పూర్తి కావాల్సిందే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

# అరుదైన వినికిడి సమస్యతో బాధపడుతోన్న ప్రఖ్యాత గాయని!



సంగీత ప్రపంచంలో మధురమైన గాత్రంతో కొన్ని దశాబ్దాలుగా కోట్లాది మందిని అలరించిన దిగ్గజ గాయని అల్కా యాగ్నిక్. ప్రస్తుతం ఆమె క్లిష్టమైన ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా అల్కా యాగ్నిక్ ఒక అరుదైన వినికిడి రుగ్మతతో పోరాడుతున్నట్లు స్వయంగా వెల్లడించారు. అకస్మాత్తుగా తలెత్తిన ఆరోగ్య సమస్య కారణంగా అల్కా తన సంగీత ప్రయాణానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. అల్కా యాగ్నిక్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను వైద్య భాషలో సెన్సోరీన్యూరల్ నర్వ్ హియరింగ్ లాస్ అని పిలుస్తారు. విమాన ప్రయాణం ముగించుకుని బయటకు వస్తోన్న సమయంలో ఆమెకు అకస్మాత్తుగా వినిపించకుండా పోయింది. తొలుత సాధారణ సమస్య అనుకున్నప్పటికీ వైద్య పరీక్షల అనంతరం ఇదొక అరుదైన వైరల్ అటాక్ వల్ల కలిగిన వినికిడి లోపమని నిర్ధారణ అయింది. అప్పటి నుండి అల్కా ఇబ్బంది పడుతున్నారు. అనారోగ్య కారణం వల్ల కొత్తగా ఎలాంటి పాటలు అంగీకరించడం లేదు. ఎంతో మంది సంగీత దర్శకులు ఇప్పటికీ పాటల కోసం సంప్రదిస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో న్యాయం చేయలేననే ఉద్దేశంతో ఆమె వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరిస్తున్నారు. వినికిడి లోపం అనేది ఒక గాయనిగా ఆమె వృత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నప్పటికీ ఎంతో ధైర్యంతో ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యపరంగా ఇన్ని ఇబ్బందులు ఉన్నా ఈ ఏడాది భారత ప్రభుత్వం ఆమెను ప్రతిష్టాత్మకమైన పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించింది. ఈ గౌరవం ఆమెకు ఎంతో ఊరటనిచ్చినప్పటికీ తన గాత్రం మళ్లీ ఎప్పుడు యథాస్థితికి చేరుకుంటుందా అని ఎదురు చూస్తున్నారు. చివరిగా 2024లో విడుదలైన అమర్ సింగ్ చమ్కీలా చిత్రంలోని నరమ్ కాల్జా పాటలో వినిపించింది. అదే ఆమె చివరి పాట. ఈ గ్యాప్‌లో ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకున్నారు. దీంతో అల్కా యాగ్నిక్ త్వరగా కోలుకోవాలని యావత్ సంగీత ప్రపంచం కోరుకుంటోంది. అలాగే సంగీత ప్రియులకు ఓ విజ్ఞప్తి కూడా చేసారు. అతి పెద్ద శబ్దంతో కూడిన సంగీతం వినడం, నిరంతరం హెడ్‌ఫోన్స్ వాడటం వంటివి వినికిడి శక్తిపై ఎంతటి ప్రమాదాన్ని చూపుతాయో ఆమె తన అనుభవం ద్వారా హెచ్చరిక జారీ చేశారు. అల్కా యాగ్నిక్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ తన గాత్రంతో సంగీత ప్రియుల్ని అలరించాలని కోరుకుందాం. అల్కా యాగ్నిక్ హిందీతో పాటు తమిళం, మలయాళం, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, మరాఠీ, అస్సామీ, ఒడియా వంటి దాదాపు 25 భాషల్లో పాటలు పాడారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేగూరులో పతాక ఆవిష్కరణ - 20 నెలల కూటమి పాలనలో గ్రామాభివృద్ధికి 2 కోట్ల 78 లక్షల రూపాయల అభివృద్ధి పనులు - రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం విక్రయ సమస్యపై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**కోవూరు, (రాజధాని వార్తలు):** నాటి అన్న ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు లోకేష్ వరకు పేదలకు అండగా నిలవడమే తెలుగు దేశం పార్టీ విధానంఅని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన సందర్భంగా కోవూరు మండలంలోని వేగూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కార్యకర్తల సమక్షంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఎంపీ లాడ్స్ నిధులు 46 లక్షలతో స్మశాన వాటిక ఆధునికీకరణ, 20 లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైన్లను ప్రారంభోత్సవం మరో 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 20 నెలల కాలంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీస్తున్నాయని కోవూరు ఎమ్మెల్యే కొనియాడారు. చంద్రబాబు ప్రజారంజక పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కేవలం వేగూరు పంచాయతీ పరిధిలోనే సుమారు 2 కోట్ల 78 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పనుల వివరాలను వెల్లడిస్తూ.. ఎంపీ లాడ్స్ నిధులు 46 లక్షలతో హిందూ స్మశానవాటిక ఆధునికీకరణ (కాంపౌండ్ వాల్, వెయిటింగ్ హాల్, కంబషన్ హాల్), మండల పరిషత్ నిధులు 9 లక్షలతో ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. విద్య, శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అంగన్వాడీ కేంద్రాలు, మెయిన్ స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు కేటాయించామని వేగూరు కండ్రిగలో 15 లక్షలతో నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా సీతారాంపురం, పల్లిపాలెం, బీసీ కాలనీ, రామాపురం తదితర ప్రాంతాల్లో సుమారు 35 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 1కోటి 20 లక్షలతో ఇంటింటికీ మంచినీరు, ఇరిగేషన్ శాఖ ద్వారా రూ. 37 లక్షల 50 వేలతో పెన్నా నది కట్టల పటిష్ఠం, కాలువల పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాల అమలులో భాగంగా వేగూరు గ్రామంలోని 10 మంది అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 6 లక్షల 18 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచామన్నారు. రైతుల పక్షపాతిగా పేరుగాంచిన ముఖ్యమంత్రి, కోవూరు నియోజకవర్గ రైతాంగం ధాన్యం సేకరణలో పడుతున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించారని ఆమె గుర్తు చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని స్వయంగా క్షేత్రస్థాయికి పంపిస్తున్నారని మంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కలెక్టర్‌తో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. రైతులు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకు రావాలని, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండలం అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ పార్వతి, వేగురు సర్పంచ్ కరేటీ అమరావతి, సుబ్బనాయుడు. ఇనమడుగు పెంచలయ్యఇంతా మల్లారెడ్డి, జమ్మిపాళెం వెంకయ్య మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- కలెక్టరేట్‌లో ధాన్య సేకరణకు సంబంధించి మిల్లర్లు, అధికారులతో మంత్రుల సమీక్ష - తేమ శాతం పరీక్షించడంలో ఏవైనా లోపాలుంటే సరిదిద్దండి - మిల్లర్ల ఎంపిక విషయంలో క్షేత్ర స్థాయి అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి - గోనె సంచులు, లారీల కొరత రాకుండా చూడండి - రబీ సీజన్ గడువు పెంచి రైతాంగానికి మేలు జరిగేలా చూడండి**







**నెల్లూరు/ కోవూరు, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ రైతాంగం ఎదుర్కొంటున్న ధాన్య సేకరణ ఇబ్బందులపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకు వెళ్లారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన ధాన్య సేకరణ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె ధాన్య సేకరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న అష్టకష్టాలను వివరించారు. కోవూరు నియోజకవర్గంలో 65,120 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, దాదాపు 2.21 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేసి నప్పటికీ, మార్చి 29 నాటికి రైతు సేవా కేంద్రాల ద్వారా కేవలం 20 వేల 775 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. మిల్లర్ల సహకారం లేకపోవడంతో లక్ష టన్నులకు పైగా ధాన్యాన్ని రైతులు బయట అమ్ముకోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోసిన గంటకే 21 శాతం తేమ వస్తోందని రెండు మూడు రోజులు ఆరబెట్టాక కూడా తేమ ఎక్కువగా చూపిస్తూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని వివరించారు. 850 కిలోలకు అదనంగా మరో 100 కిలోలు అడగడం దారుణమని, అటువంటి మిల్లర్లను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని 42 కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల కొరత తీవ్రంగా ఉందని అలాగే అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి సరిపడా టార్పాలిన్లు, ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలు లేవని మంత్రి దృష్టికి తెచ్చారు.మిల్లులకు ధాన్యం తరలించడానికి తగినన్ని వాహనాలు లేక రైతులు కల్లాల్లోనే నిరీక్షిస్తున్నారని, రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. క్షేత్రస్థాయి అధికారులు రైతులకు మిల్లర్లను ఎంపిక చేసుకునే ఆప్షన్ల గురించి వివరించడం లేదని అధికారుల తీరు మారాలని సూచించారు. కోవూరు నియోజకవర్గంలోని 42 కొనుగోలు కేంద్రాలకు సరిపడా గోనె సంచులు, టార్పాలిన్ల కొరతపై మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తెచ్చారు. అవసరమైతే రబీ సీజన్ ధాన్య సేకరణ గడువును పెంచి, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడాలని అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిమంత్రి నాదెండ్ల మనోహర్‌ని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మార్కెటింగ్ మరియు పౌరసరఫరాల శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి రైతు సమస్యలపై సంపూర్ణ అవగాహన వుంది - ధాన్య సేకరణకు సంబంధించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పలు సార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు - రైస్ మిల్లర్ల అవకతవకలు పాల్పడ్డా.. నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించేదే లేదు - రైతుల నుంచి 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నాం.- గత ప్రభుత్వం ధాన్య సేకరణ విస్మరించి వ్యవస్థను దళారీలకు అప్పగించింది : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**







**కోవూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా రైతాంగం పండించిన ప్రతి ధాన్యపు బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో నిర్వహించిన రైతుల బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ నాయకులు మరియు రైతులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ని వరి కంకుల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనో హర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై అవగాహన ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా ఉండటం ఈ ప్రాంత రైతుల అదృష్టమని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. రబీ సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ధాన్య సేకరణకు సంబంధించి పలుసార్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో ప్రస్తావించిన విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. జిల్లా నుంచి 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం రెవెన్యూ మరియు పౌరసరఫరాల వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. సాక్షాత్తు సాక్షాత్తు ఈ జిల్లాకు చెందిన వ్యక్తే వ్యవసాయ శాఖ మంత్రిగా వుండి రైతుల నుంచి ధాన్యం సేకరణ విస్మరించి దళారులకు అప్పగించారన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు గొనె సంచుల కొరత లేకుండా, లారీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఏ రైస్ మిల్‌కు ధాన్యం ఇవ్వాలి అనేది వారి సొంత నిర్ణయమని పూర్తిగా వారు ఇష్టప్రకారమే రైస్ మిల్లును ఎంచుకోవాలని సూచించారు. ధాన్య సేకరణలో రైస్ మిల్లర్ల అవకతవకలు పాల్పడ్డా.. నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించేది లేదన్నారు. ధాన్యం కొనుగోలులో అప్పటి ప్రభుత్వ నాయకులు గోల్ మాల్ చేసి రూ. 82 కోట్ల మేర అవినీతి చేశా రని గత ప్రభుత్వంలో అన్నం పెట్టే రైతు మొర వినే నాథుడు లేరన్నారు. రైతులు అవగాహనా రాహిత్యంతో ధాన్యం బయట అమ్మొద్దని అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజ కొను గోలు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ యిచ్చారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలన సాగిస్తున్నారని ఆయన కొనియాడారు. 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకోవడంతో పాటు ఆధునిక ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులకు డ్రయర్లు సౌకర్యం కల్పి స్తామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 11.వేల 130 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిధులను విడుదల చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. రైతుల నుంచి సేకరించే సోనామసూరి, బిపిటి వంటి మేలు రకం ధాన్యంతో ప్రభుత్వం వ్యాపారం చేయదని, దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 41,000 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడు తూ ధాన్య సేకరణలో కోవూరు ప్రాంత రైతాంగం ఎదుర్కొంటున్న విషయాన్ని చెప్పగానే స్పందించి సమస్య పరిష్కారానికై క్షేత్ర స్థాయి పరిశీలనకు విచ్చేసినమంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని కొనియాడారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ జరిగిన 24 గంటల్లోనే హమాలీ కూలీలతో సహా రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని ఆమె గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోనికి వచ్చాక అమలు చేసిన అన్నదాత సుఖీభవ ద్వారా ఏడాదికి 20 వేల ఆర్థిక సహాయం, ల్యాండ్ యాక్ట్ రద్దు, రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాల పంపిణీ చేసిన విష యాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అతిముఖ్యమైన రేషన్ కార్డుల విభజన సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి నాదెండ్ల మనోహర్రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్, పౌరసరఫర మరియు వ్యవసా య శాఖ అధికారులు, రైతులతో పాటు స్థానిక తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుప్రసాద్‌కు తెలుగు స్వర్ణ నంది పురస్కారం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాజమహేంద్రవరంలో జరిగిన జాతీయ సాంస్కృతిక వైభవోత్సవంలో శ్రీనాథ కవిసార్వభౌముని 13వ తరం వారసులు కావూరి శ్రీనివాస శర్మ చేతుల మీదుగా విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, సాహితీవేత్త సముద్రాల గురుప్రసాద్ తెలుగు స్వర్ణ నందీ పురస్కారాన్ని స్వీకరించారు. తెలుగు సాహిత్యంలో విశేష కృషితో పాటు,తెలుగు భాష పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి గాను పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు 10వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు, కవయిత్రి మొల్ల 14వ తరం వారసులు మున్నెల్లి శివశంకరయ్య, పిఠాపురం సంస్థాన రాజవంశీకులు రాజారావు వేంకట మహీపతి రామరత్నరావు బహద్దూర్, మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబూరావు, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

**- సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది - 2028 కి పూర్తి చేస్తామన్న అమరావతికి అసెంబ్లీ తీర్మానం ఎందుకు? : మాజీ ఎమ్మెల్యే "బొత్స" సూటి ప్రశ్న**

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దొంగ నాటకాలు ప్రజలకు బాగా తెలుసని పెడితే మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. సోమవారం స్థానిక వైఎస్ ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అమరావతి రాజధానిగా అసెంబ్లీలో తీర్మానం చేయడం వెనక చంద్రబాబు నాయుడు దొంగనాటకానికి నాంది పలికారన్నారు. 2028లో అమరావతిని పూర్తిస్థాయిలో రాజధానిగా తయారు చేస్తామని ప్రగల్బాలు పలికిన చంద్రబాబు మళ్లీ అసెంబ్లీ తీర్మానం చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఇదే తీర్మానాన్ని శాసన మండలిలో ఎందుకు చర్చకి పెట్టలేదని ప్రశ్నించారు. నాడు తాము అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులపై అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు, శాసన మండలిలో కూడా తీర్మానం చేయాలని పట్టు పట్టిన చంద్రబాబు ఇప్పుడు ఆ విధంగా ఎందుకు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో గతంలో 5000 కోట్లు ఖర్చు పెట్టిన చంద్రబాబు, మళ్లీ ఇదే రాజధాని కోసం కొత్తగా టెండర్లు పిలవడం వెనక భారీ అవినీతి దాగి ఉందన్నారు. నాడు పోలవరాన్ని ఏటీఎం గా వాడుకున్న చంద్రబాబు, నేడు రాజధానినీ బూచిగా చూపించి ఏటీఎంగా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అంటున్న చంద్రబాబు రాజధాని



కోసం 47 వేల కోట్లు అప్పు చేయడం ఎందుకోసమని ప్రశ్నించారు. రైతులను, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. రెండేళ్లలో మూడు లక్షల 30 వేల కోట్లు అప్పుచేసి ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, సర్పంచులు బెల్లాన త్రినాధరావు, కె. పైడుపునాయుడు, ఉప సర్పంచు, కర్రీ రామనాయుడు, మండల యూత్ కన్వీనర్ కర్రీ లక్ష్మణ, గిడిజాల కాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


# ఆస్తి పంపకాల్లో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు : ఎస్.ఐ యు మహేష్**





**బొండపల్లి, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** బొండపల్లి మండలం లోని కొండకిండాం గ్రామంలో ఆస్తి పంపకాలకు సంబంధించి అన్నదమ్ముల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో తమ్ముడు కలిసెట్టి గౌరినాయుడు, ఇద్దరు అన్నయ్యలు కలిసెట్టి సత్యనారాయణ, కలిసెట్టి బంగారు నాయుడులపై కత్తితో దాడి చేశాడని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఆస్తి పంపకాలలో వ్యత్యాసాలే ఈ దాడికి కారణమని ఎస్.ఐ యు మహేష్ చెప్పారు.ఈ సందర్భంగా ఎస్.ఐ యు.మహేష్ మాట్లాడుతూ దాడిలో తీవ్ర గాయాలైన ఇద్దరు వ్యక్తులను జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా, ఆసుపత్రిలో చికిత్స జరుగుతుందని తెలియజేశారు.



దాడి చేసిన కలిసెట్టి గౌరినాయుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యు.మహేష్ తెలియజేశారు.

# ఘనంగా బ్రిలియంట్ మైండ్స్ ప్లే స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** పట్టణంలో రింగ్ రోడ్డు, నటరాజ్ కాలనీ దగ్గరలో ఉన్న బ్రిలియంట్ మైండ్స్ పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు స్థానిక ఆర్య ఫంక్షన్ హాల్ ,మయూరి టిఫిన్స్ దగ్గర ఘనంగా జరిగాయి.ఇందులో భాగం గా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, అట, పాటల పోటీలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ విద్యాసంవత్సరంలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ లెంక బిందు ప్రియ, లెంక వెంకట రమణ, లెంక భవాని, పాఠశాల టీచర్లు మరుపల్లి స్వర్ణ, రామలక్ష్మిలు పాల్గొన్నారు.

# రామాలయానికి రూ. 25 వేల విరాళం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఉత్తమ పౌర పురస్కార గ్రహీత,కీర్తిశేషులు గురాన సాధూరావు 10వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. చిల్ల పేట గ్రామంలో శ్రీ రామాలయ పునర్నిర్మాణం కోసం రూ. 25,000/- విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. సాధూరావు జ్ఞాపకార్థం వారి కుటుంబం చేసిన ఈ ఆర్థిక సాయాన్ని గ్రామస్థులు, భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో ఆర్ అండ్ బి భూమిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలి

**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండల మరియు గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు సోమవారం నాడు తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో భాగంగా మక్కువ లో తలపెట్టిన మజ్జి గౌరమ్మ కోవెల నుండి సువర్ణముఖి నది వరకు సిమెంట్ రోడ్డును నిర్మించే క్రమంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 100 అడుగుల మేర రోడ్డు కాలువలు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం చేపట్టిన రోడ్డు పనులు అందుకు భిన్నంగా ఉండడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్థలం గుర్తించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది అని అన్నారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. తాము అభివృద్ధికి ఆటంకం కాదని ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని అందుకే ఆ దిశగా నూతనంగా నిర్మించ తలపెట్టిన పనులను పూర్తిస్థాయిలో ప్రజా అవసరాలకు వినియోగంలోకి రావాలని ఆయన కోరారు. గతంలో సేకరించినటువంటి భూమికి అనుగుణంగా కాలువలను రోడ్లను నిర్మించుకుంటే బాగుంటుంది అని అభిప్రాయపడ్డారు. రోడ్డుతో పాటుగా చిరు వ్యాపారులకు ఆటోలకు ఆటో స్టాండ్లు



బస్సు షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు సామాజిక మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి పై విషయమై ఇప్పటికైనా తగిన విధంగా స్పందించాలి అంటూ ఆయన పిలుపునిచ్చారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగితే తాను ఎంతవరకైనా వెళ్లి పోరాడైన సాధిస్తానని తెలియజేశారు. ఇప్పటికే పై సమస్యలపై గౌరవ కలెక్టర్‌కి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యథేచ్ఛగా అనధికార గ్రావెల్ తవ్వకాలు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం కాశీపట్నం పంచాయతీ పరిధిలో గల రాతి చెరువు మెట్ట వద్ద యదేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలను యంత్రాల సహాయంతో చేపట్టి అక్రమంగా తరలించుకుని పోతున్న అక్రమార్కులు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు. ఈ గ్రావెల్ దందాలో అధికార పార్టీ అండదండలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకోసమే అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి తవ్వకాలను ఆపి రాతి చెరువు మెట్టను కాపాడి పర్యావరణాన్ని రక్షిస్తారని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి


**- ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు**

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం జాతీయ రహదారిపై గల జంక్షన్‌లో విద్యుత్ షాక్‌తో ఒక యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. స్థానిక సాయి నావాల్టీస్ షాపు నుంచి రోడ్డు అవతలి వైపుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చుట్టుపక్కల వాళ్ళు తెలియజేశారు. మృతుడు ఆకుల ఏడుకొండలు (18) గజపతినగరం మండలం తుమ్మికాపల్లి గ్రామానికి చెందిన యువకుడు. విద్యుత్ షాక్ కు గురైన ఏడుకొండలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కానీ అప్పటికే ఏడుకొండలు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విద్యుత్ షాక్‌తో ఏడుకొండలు మృతి చెందడంతో స్వగ్రామమైన తుమ్మికాపల్లిలో విషాదఛాయలు



అలముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు.

# సత్ఫలితాలనిస్తున్న "నేను చేసిన మంచి పని"



**గజపతినగరం, (రాజధాని వార్తలు):**మండలం లోని మర్రివలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకల చంద్రరావు కొద్దిరోజుల క్రితం పిల్లలలో నైతిక విలువలు పెంపొందించే ఉద్దేశంతో "నేను చేసిన మంచి పని" అనే పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకం ఇప్పుడు మంచి ఫలితాలను ఇస్తుందని కనకల విలేకరులకు తెలియజేశారు. కొద్దిరోజుల క్రితం పాఠశాలలోని విద్యార్థినులు తాడ్డి పూజ, ముగడ గాయత్రిలకు 1100/- దొరకగా, వారిద్దరూ తమకు దొరికిన మొత్తాన్ని గ్రామంలో గల పెద్దలకు అందజేశారు. గ్రామ పెద్దలు ఆ మొత్తాన్ని పోగొట్టుకున్న వ్యక్తులకు అందజేయడం జరిగిందని కనకల తెలియజేశారు. ఆ విద్యార్థినిలు చేసిన మంచి పనిని గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వేనోళ్ల కొనియాడుతూ అభినందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కనకల చెప్పారు. సామాజిక బాధ్యత, నైతిక విలువలతో విద్యార్థులు చేసిన ఈ గొప్ప పనిని తన పుస్తకమైన "నేను చేసిన మంచి పని" అనే పుస్తకంలో నమోదు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు కనకల చంద్రరావు తెలియజేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజ్, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జరిగిన ఈతల పోటీలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 29వ తారీకు మార్చి 2026 ఆదివారం ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జరిగిన ఈతల పోటీ లలో 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ గ్రూప్ 5 డి.వి.నిదిష్ రెడ్డి గోల్డ్ మెడల్, విశాఖ స్విమ్మింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అయిన పరవాడ ఈశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. విజేతలకు డి.వి.కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు మెడల్స్ బహుకరించారు.

# పెద్దాపురప్పాడు పీఏసీఎస్ చైర్మన్‌గా వాసిరెడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెద్దాపురప్పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా వాసిరెడ్డి సత్యనారాయణ, మెంబర్లుగా మేడిశెట్టి వెంకటరమణ, మహదాసు వరప్రసాద్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్మన్, వాసిరెడ్డి సత్య నారాయణ ఈ సొసైటీకి మూడోసారి చైర్మన్‌గా ఎన్నికైనందుకు, త్రిషభ్య కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, పెంకే శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబీ, చప్పిడి వెంకటేశ్వరరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, పబ్బినీది పద్మావతి ప్రసాద్, ముద్రగడ రమేష్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, సైనవరపు భవాని శంకర్, వెలుగుబంట్ల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు), గంటా వీరన్న చౌదరి, రెడ్డిపల్లి నారాయణరావు, జోకా తాతాజీ, తదితర కూటమి నాయకులు, స్థానిక రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎన్జీవో కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీని పరిరక్షించండి

## - పాలక వర్గం అక్రమాలపై పరిరక్షణ కమిటీ ధ్వజం
## - వేణుగోపాల స్వామి ఆలయంలో జనరల్ బాడీ మీటింగ్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం ప్రస్తుతం పాలక వర్గం అధ్యక్షులు ఎస్ ఎమ్ మౌలాలి.. కార్యదర్శి సబ్బం కిరణ్. సభ్యులు అచ్యుతరావు కే ఎస్ వి ప్రసాద్ తదితరులు.చేస్తున్న అక్రమాలపై సభ్యుల పోరాటం. అక్కయ్యపాలెం వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణ ఆడిటోరియంలో ఆదివారం సొసైటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత పాలకవర్గం తీరుపై పరిరక్షణ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో ధ్వజమెత్తారు.. ఎంతో పేరు ప్రతిష్టలు పొందిన ఈ సొసైటీను ప్రస్తుత పాలకవర్గం భ్రష్టు పట్టించిందన్నారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ అనేక అంశాలను సభలో లేవనెత్తింది. 1. ఎన్జిజిఒఎస్, కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., న.బి-1162, 3, విశాఖపట్నం, గత సుమారు 70 సం॥ల క్రితం ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు అపూర్వమైన సేవలు అందించి, అనేక లేఅవుట్లు డెవలప్ చేసి, అతితక్కువ ధరలకు ఇండ్ల స్థలాలను అక్కయ్యపాలెం, అడవివరం, కప్పరాడ, పెద్ద గంట్యాడ, మధురవాడ, గుర్రంపాలెం, గౌరిపల్లి, అంతకాపల్లి తదితర ప్రాంతాల్లో సభ్యులకు కేటాయించింది. ఈ స్థలాల్లో కొన్నింటి ధరలు ఈ రోజున కోట్ల రూపాయలు విలువ చేస్తున్నాయి. నేటికి అనేకమంది ఇంటి స్థలం తీసుకోవాలంటే ముందుగా మన సొసైటీని సంప్రదిస్తారు. 2. సొసైటీకి 10.01.2023న ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం, ఈ దిగువ ఉదహరించిన అంశాలపై ఏ.పి.కో-ఆపరేటివ్ సోసైటీస్ యాక్ట్ 1964నకు, సోసైటీ బైలాస్నకు వ్యతిరేకంగా వ్యవహారిస్తూ, సభ్యులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తూ, సొసైటీకి ఆర్థికనష్టం కలిగించినందున, సొసైటీ ఆఫీస్ నిర్వహణ సక్రమంగా లేనందున, సభ్యులను మరియు సొసైటీ ఆఫీసు నుంచి పరిశీలకులుగా జనరల్బాడీ మీటింగ్‌నకు విచ్చేసిన అధికారులను సైతం విలువ లేకుండా వ్యవహరించిన ఈ పాలకవర్గం చేస్తున్న ఆక్రమాలపై సభ్యులమైన మేము పోరాటం చేస్తున్నాము

# ప్రజా దర్బార్‌కి 14 వినతులు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విఎంఆర్డిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చైర్మన్ ఎంవి. ప్రణవ్ గోపాల్ ప్రజా పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు అందుకు న్నారు. వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్లానింగ్, ఎస్టేట్ విభాగాలకు వచ్చిన వినతులను సత్వరమే పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినతుల పరిష్కారంలో అన్ని అంశాలను పరిశీలించి, బాధితులకు సానుకూలంగా తగిన న్యాయం చేయాలని సూచించారు. గడువులోగా బాధితులకు సరైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కి 14 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి 4, ఎస్టేట్ విభాగానికి 5, రెవెన్యూ విభాగానికి 1, పరిపాలన విభాగానికి 4 చొప్పున వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె.రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan